ప్రెస్ సంబంధాల విభాగం

29-3-2007

**మార్చి 31 నాడు బ్యాంకింగ్ వేళల తర్వాత కూడా**

**ఆర్‌బిఐ పన్ను చెల్లింపులను అంగీకరించడం**

మార్చి 31, 2007 తేదీన పన్ను చెల్లింపుదార్ల సౌకర్యార్థం ముంబయి, నవీ ముంబయిలలో ఉన్న ఆర్‌బిఐ కార్యాలయంలోని కౌంటర్లలో పన్ను చెల్లింపు తాలుకు నగదు డిపాజిట్లను నాలుగు గంటల దాకా అంగీకరించేందుకు ప్రత్యేక సదుపాయాలు కల్పించింది. ప్రభుత్వానికి చెల్లించే పన్నులను చెక్కులు/ఇతర సాధనాల రూపంలో మార్చి 31, 2007 నాడు అయిదు గంటల దాకా అంగీకరిస్తారు.

ఏజన్సీ బ్యాంకులకు అంటే ఎస్‌బిఐ, అనుబంధ బ్యాంకులకు, ప్రభుత్వరంగ బ్యాంకులకు, అధీకృత ప్రయివేటురంగ బ్యాంకులకు పన్నులను మార్చి 31, 2007న సాధారణ బ్యాంకింగ్ వేళల తర్వాత కూడా అంగీకరించమని సూచనలు చేయడం జరిగింది.

పన్ను చెల్లింపుదారులను మార్చి 31, 2007తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి ఈ సౌకర్యాలను వినియోగించుకోమని ఆర్‌బిఐ కోరుతోంది.

అజిత్ ప్రసాద్

మేనేజర్

ప్రెస్ సమాచారం : 2006-2007/1316